# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు — తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY



## విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..

మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954



Cerculated by Hyderbad, Nalgonda, Nizambad, Warngall, Khammam, Rangareddy, Kamareddy, Medak, Adilabad,Manchiryal, KarimNagar

పబ్లిషర్: హైదరాబాద్ సంపుటి : 1 సంచిక : 16 సోమవారం 26- 8-2024 పేజీలు : 4 వెల రూ.- 3




నీటికుంటలో నిర్మించిన

## జీహెచ్ఎంసీని కూల్చేస్తారా..?

### హైడ్రా కూల్చివేతలపై సర్కారుపై మండిపడ్డ అసదుద్దీన్ ఒవైసీ

హైదరాబాద్ **మనవెలుగు:**హైదరాబాద్ నగరంతో పాటు శివారు ప్రాంతాల్లో అక్రమ నిర్మాణాలంటూ హైడ్రా కూల్చివేస్తున్నది. సినీ నటుడు నాగార్జునకు చెందిన మాదాపూర్‌లోని ఎన్ కన్వెన్షన్‌తో పాటు ప్రొ కబడ్డీ లీగ్ ఓనర్ అనుపమ, కావేరి సీడ్స్ యజమాని భాస్కర్ రావులతో పాటు పలువురి భవనాలను సైతం కూల్చివేసింది.ఇందులో పలువురు ఎంఐఎం నేతల భవనాలు సైతం ఉన్నాయి. ఈ అంశంపై ఎంఐఎం అధినేత, ఎంపీ అక్బరుద్దీన్ ఒవైసీ ఘాటుగా స్పందించారు. హైదరాబాద్ నగరంలోని హుస్సేన్ సాగర్ వద్ద నిర్మించి ప్రభుత్వ కార్యాలయాలను సైతం కూల్చివేస్తారా? అంటూ రేవంత్ రెడ్డి సర్కారును ప్రశ్నించారు. ఎఫ్‌టీఎల్ పరిధిలో నిర్మించిన భవనాలను భవనాలను కూల్చివేస్తున్న హైడ్రా అధికారులు.. ఆ పరిధిలో నిర్మించిన ప్రభుత్వ కార్యాలయాలను కూలుస్తారా? అంటూ నిలదశారు. నెక్లెస్ రోడ్ సైతం ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉందని, జీహెచ్ఎంసీ సైతం నీటికుంటలో నిర్మించిందేనని.. నాలాపై కట్టిన కార్యాలయాన్ని సైతం కూల్చివేస్తారా? అంటూ తీవ్రంగా ప్రశ్నించారు.

## 2036 లో హైదరాబాద్‌లో ఒలింపిక్స్ నిర్వహిస్తాం


### – సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్: **మనవెలుగు:**2036లో హైదరాబాద్‌లో ఒలింపిక్ గేమ్స్ నిర్వహిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఈ మేరకు తమకు అవకాశం కల్పించాలని ప్రధాని మోదీని కోరినట్లు చెప్పారు.అంతర్జాతీయ స్థాయిలో వసతులు కల్పించడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఎన్ఎండీసీ హైదరాబాద్ మారథాన్ విజేతలకు గచ్చిబౌలి స్టేడియంలో సీఎం రేవంత్‌రెడ్డి బహుమతులు అందేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2036లో ఒలింపిక్స్‌ను భారత్‌లో నిర్వహించాలని ప్రధాని మోదీ ఆలోచన చేస్తున్నారని తెలిపారు. విశ్వక్రీడలను హైదరాబాద్‌లో నిర్వహించేందుకు అవకాశం ఇవ్వాలని కోరామన్నారు. అంతర్జాతీయ స్థాయిలో స్టేడియాలను నిర్మిస్తామని, వసతులు కల్పిస్తామని చెప్పానన్నారు. దానికోసం ఇప్పటి నుంచి ప్రణాళికా బద్ధంగా పనిచేస్తామని చెప్పినట్లు వెల్లడించారు.

## N కన్వెన్షన్ కూల్చివేతపై

### నాగార్జున కీలక ప్రకటన




హైదరాబాద్:**మనవెలుగు:**ఎన్.. కన్వెన్షన్ నేలమట్టం.. గత 24 గంటలుగా మీడియాలో, సోషల్ మీడియాలో ఎక్కడ చూసినా ఇదే చర్చ.. రచ్చ! టాలీవుడ్ సీనియర్ హీరో అక్కినేని నాగార్జునకుచెందినది కావడంతో ఇది మరింత బర్నింగ్ టాపిక్ అయ్యింది.హైదరాబాద్ నగరం లోని తుమ్మిడికుంట చెరువు ను ఆక్రమించి ఎన్ కన్వెన్షన్ నిర్మించారని తెలం గాణ ప్రభుత్వం 'హైడ్రా'ను ఝు లిపించిన సంగతి తెలిసిందే. శనివారం ఉద యాన్నే హైడ్రా టీమ్ కూల్చివేతలు ప్రారం భించగా.. దాదా పు అంతా అయిపోయే సమయానికి రాష్ట్ర హైకోర్టు నుంచి నాగార్జున 'స్టే' ఆర్డర్ తెచ్చుకున్నారు. దీంతో నాగ్‌కు బిగ్ రిలీఫ్ దక్కినట్లు అయ్యింది. అయితే..

ఎన్ కన్వెన్షన్‌పై కొన్ని మీడియా సంస్థల్లో ప్రత్యేక కథనాలు మాత్రం ఆగలేదు. అసలేంటీ ఎన్ కన్వెన్షన్..? పుట్టు పూర్వోత్తరాలు ఏంటి..? వివాదం ఏంటి..? అక్కినేని వారి ఆక్రమణలు ఇలా చిత్ర విచిత్రాలుగా కథనాలు వస్తున్నాయి. హీరో అయ్యుండి విలన్‌గా మారి ఆక్రమణలు చేయడ మేంటి..? అని నెట్టింట్లో పెద్ద ఎత్తునే విమర్శలు వెల్లువెత్తాయి. ఇక సోషల్ మీడి యాలో అయితే ఎవరికి తోచినట్లు వాళ్లు రాసేస్తుండటంతో ఈ మొత్తం వ్యవహారానికి ఫుల్ స్టాప్ పెట్టాలని భావించి ఆదివారం రాత్రి ట్విట్టర్ వేదికగా కీలక ప్రకటన చేశారు. అక్కినేని అభిమానులు, శ్రేయోభి లాషులకు విజ్ఞప్తి చేస్తూ నాగ్ పలు ఆసక్తికరవిషయాలను రాసుకొచ్చారు.

## వాల్మీకి కుంభకోణంతో టీ కాంగ్రెస్ నేతలకు లింక్..

### ఎక్స్‌లో కేటీఆర్ సంచలన వీడియో



హైదరాబాద్, **మనవెలుగు:** కర్ణాటకలో జరిగిన భారీ వాల్మీకి కుంభకోణంతో తెలంగాణ కాంగ్రెస్ నాయకులకు లింక్ ఉందని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. హైదరాబాద్‌లోని 9 మంది బ్యాంకు ఖాతాలకు వాల్మీకి కార్పొరేషన్ డబ్బు రూ.45 కోట్లు బదిలీ చేశారని, అవి ఎవరి ఖాతాలని ఎక్స్‌లో ఆయన ప్రశ్నించారు.తీగ లాగితే తెలంగాణ కాంగ్రెస్ డొంక మొత్తం కదులుతుందని విమర్శలు చేశారు.మొన్నటి పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ కాంగ్రెస్ ఆ డబ్బులనే ఖర్చు చేసినట్లు అనిపిస్తోందని కేటీఆర్ అనుమానం వ్యక్తం చేశారు. 'వీ6 బిజినెస్ యజమాని ఎవరు, ఆ ఖాతాకు రూ.4.5 కోట్లు ఎందుకు బదిలీ చేశారు..? లోక్‌సభ ఎన్నికల సమయంలో హైదరాబాద్‌లో నగదు విత్‌డ్రా చేసిన బార్‌లు, బంగారం దుకాణాలు ఎవరివి..? కాంగ్రెస్ పార్టీతో వారికి సంబంధం ఏమిటి..? కుంభకోణంతో హైదరాబాద్‌కు ఇన్ని లింకులు కనపడుతున్నా తెలంగాణ కాంగ్రెస్ నాయకులను ఎవరు కాపాడుతున్నారు..?' అని కేటీఆర్ ప్రశ్నల వర్షం కురిపించారు.సిద్ధరామయ్యను తొలగిస్తే పక్కన ఉన్న తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కూలుతుందని కర్ణాటక మంత్రి సతీష్ జారి?హొలీ అంటున్నారని, కర్ణాటక కాంగ్రెస్ పార్టీకి, తెలంగాణ కాంగ్రెస్ పార్టీతో పెనవేసుకున్న బంధం వాల్మీకి స్కామేనా..? అని కేటీఆర్ ప్రశ్నించారు. రాహుల్‌గాంధీ ఈ స్కాంపై నోరు విప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

## చెట్ల నరికివేతపై విద్యుత్ సిబ్బందికి హరీశ్‌రావు మందలింపు..!



సిద్దిపేట **మనవెలుగు:** జిల్లా కేంద్రంలోని మెదక్ రోడ్డులో రోడ్డు వెంట ఉన్న చెట్లను అకారణంగా నరికివేస్తున్న విద్యుత్ సిబ్బందిని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు మందలించారు.అటుగా వెళు తున్న హరీశ్‌రావుకు చెట్లను నరికివేస్తుండడాన్ని గమనిం చారు. దాంతో సిబ్బంది వద్దకు వెళ్లి చెట్లను ఎందుకు నరికివేస్తున్నారని ప్రశ్నించారు. కరెంట్ తీగలకు చెట్లు అడ్డంగా ఉన్నాయని చెప్పారు. దాంతో ఆయన స్పందిస్తూ.. వైర్లకు అడ్డంగా ఉన్నా యని చెట్లను పూర్తిగా నరికివే యడం సరికాదని.. లైన్లకు అడ్డం వచ్చిన కొమ్మల ను మాత్రమే తొలగించాలన్నారు. పూర్తిగా చెట్లను నరికివేస్తూ పర్యావరణానికి ఎందుకు నష్టం చేస్తున్నారంటూ మందలించారు. 20 ఏళ్లుగా సిద్దిపేటలో మొక్కలను పిల్లల్లా కాపాడుకుంటూ వచ్చామని.. ఇక్కడి ప్రజలకు చెట్లతో ఉండే అనుబంధాన్ని తొలగిస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎలాంటి ముందు చూపులేకుండా, పర్యవేక్షణ లేకుండా గుడ్డిగా కార్మికులను పెట్టి చెట్లను తొలగించడం అధికారుల నిర్లక్ష్యమని అన్నారు. చెట్లను తొలగించడం సులువైన పని కానీ.. వాటిని పెంచడానికి సిద్దిపేట ప్రజలకు 20 సంవత్సరాలు పట్టిందని వాటిని ఎంతో ప్రేమగా పెంచామని అన్నారు. పర్యావ రణానికి ఎంతో ఉపయోగపడే చెట్లను విచక్షణారహితంగా తొలగించడం దుర్మార్గమని, తొలగించాలని ఆదేశించిన అధికారులపై చర్యలు తీసుకోవాలంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఏపీలో స్పేస్ పార్క్ ఏర్పాటుపై డిప్యూటీ సీఎం చర్చలు..

**అమరావతి, మనవెలుగు:**శాస్త్ర, సాంకేతిక రంగం అభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. అమరావతిలో స్పేస్ కిడ్జ్ ఇండియా సంస్థ ప్రతినిధులతో పవన్ కళ్యాణ్ సమావేశమై..అంతరిక్ష రంగంలో సంస్థ చేసిన పరిశోధనల గురించి తెలుసుకున్నారు. స్పేస్ కిడ్జ్ సంస్థ పరిశోధనలు, తయారు చేసిన శాటిలైట్ల గురించి డిప్యూటీ సీఎంకు సంస్థ ప్రతినిధులు వివరించారు. ఇటీవల తయారుచేసిన అతి చిన్న శాటిలైట్ డిప్లయర్‌ను పవన్ కళ్యాణ్‌కు చూపించి.. దాని పని విధానం, ఉపయోగాలను వివరించారు. పిల్లల్లో దాగిఉన్న అపరిమితమైన ఊహాశక్తిని వెలికి తీసి.. వారిని శాస్త్రవేత్తలుగా తయారుచేయడమే లక్ష్యంగా స్పేస్ కిడ్జ్ సంస్థ పనిచేస్తుంది. విద్యార్థి దశలోనే శాస్త్ర, సాంకేతిక రంగాలపై మక్కువ పెంచడమే ఈ సంస్థ లక్ష్యం. ముఖ్యంగా అంతరిక్ష పరిశోధన వైపు విద్యార్థులు మళ్లించే ఉద్దేశంతో సంస్థ పనిచేస్తుంది. దేశంలో యువ శాస్త్రవేత్తలను తయారు చేయడమే లక్ష్యంగా స్పేస్ కిడ్జ్ సంస్థ



పనిచేస్తోంది. ముఖ్యంగా పలు ఉపగ్రహాలను ఈ సంస్థ అభివృద్ధి చేస్తుంది. ఆంధ్రప్ర దేశ్‌లో సంస్థ కార్యకలాపాలను విస్తృతం చేసే లక్ష్యంతో స్పేస్ కిడ్జ్ ప్రతినిధులు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను కలిశారు.

ఏపీలో స్పేస్ పార్క్..విద్యార్థులకు అంతరిక్ష విజ్ఞానంపై అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. విద్యార్థులు శాస్త్రవే త్తలుగా మారేందుకు అవసరమైన ప్రోత్సాహం అందిస్తామని పవన్ కళ్యాణ్ తెలిపారు. రాష్ట్రంలో స్పేస్ పార్క్ ఏర్పాటుపై స్పేస్ కిడ్జ్ ప్రతినిధులతో ఆయన చర్చించారు. అంతరిక్ష పరిశోధన ఫలాలను సక్రమంగా వినియోగించుకుంటే దేశం అభివృద్ధి పథంలో ముందుకెళ్తుందని తెలిపారు. అంతరిక్ష విజ్ఞానంపై విద్యార్థి దశ నుంచే అవగాహన పెంపొందించడం ఎంతైనా అవసం మని పవన్ కళ్యాణ్ అభిప్రాయపడ్డారు.

మన వెలుగు
ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక
సోమవారం 26 ఆగష్టు 2024

# రాంగ్ రూట్లో ఆర్టీసీ బస్సు ప్రయాణం

### తీరుమారని ఆర్టీసీ వ్యవహారం

### డ్రైవర్ల నిర్లక్ష్యంతో తోటి వాహనదారులకు తప్పని తిప్పలు

### మేనేజర్,ట్రాఫిక్ పోలీసులు స్పందించాలి



రంగారెడ్డి, ( మన వెలుగు ) ఆగస్టు 25 : కొంతమంది డ్రైవర్ల నిర్లక్ష్యమో లేక అత్యుత్సాహమో గాని ఏకంగా వ్యవస్థకే చెడ్డ పేరు తెస్తున్నారనే దాంట్లో ఎలాంటి సందేహం లేదని చెప్పకనే చెప్పవచ్చు.గత వారం కిందట రాంగ్ రూట్లో వాహనాలు వెళ్తుంటే, ఇబ్బందులకు గురవుతున్నారు ప్రయాణికులు, అనే వార్తకు స్పందన అయినట్లే అయినా మళ్ళీ అదే విధానాన్ని ఆలంబిస్తున్నారు కొంతమంది డ్రైవర్లు,సిబ్బంది.ఆదివారం షాద్ నగర్ ఆర్టీసీ డిపోకు చెందిన బస్సు మహబూబ్ నగర్ వెళ్లే క్రమంలో డిపో నుండి బయటకు వెళ్లకుండా నేరుగా రాంగ్ రూట్లో వెళ్తూ సాటి వాహనదారులకు, ప్రయాణికులకు ఇబ్బంది కలిగిస్తూ న్న చిత్రం మీడియా కెమెరాకు చిక్కింది.డివైడర్లు లేకపోవడ మే కాకుండా, ట్రాఫిక్ పోలీసులు కూడా చూడనట్లుగా వ్యవ హరించడం వల్లనే ఇలా కొంతమంది డ్రైవర్లు ఇష్టరాజ్యంగా వెళ్తున్నట్లు వాహనదారులు,ప్రయాణికులు అంటున్నారు.మరి దీనిపై ఆర్టీసీ అధికారులు,ట్రాఫిక్ పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో చూడాలి మరి.

# విద్యార్థినులతో ఉపాధ్యాయుడి అసభ్య ప్రవర్తన..

### పోక్సో చట్టం కింద కేసు నమోదు




కంకిపాడు: కృష్ణా జిల్లా పెనమలూరు నియోజకవర్గం కంకిపాడు మండలంలో ఓ ఉపాధ్యాయుడు విద్యార్థులతో అసభ్యకరంగా ప్రవర్తించిన ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది.ఈడుపుగల్లు గ్రామంలోని ఓ పాఠశాలలో పనిచేసే మండవ వెంకట శ్రీనివాస్ గత కొంతకాలంగా విద్యార్థినులతో అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నాడని బాధిత విద్యార్థినులు తల్లిదండ్రులకు తెలిపారు. దీంతో వారు కంకిపాడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు సీఐ మురళీ కృష్ణ, ఎస్ఐ సందీప్‌లు విచారణ జరిపి నిందితుడిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు.

# తెదేపా అధినేత చంద్రబాబును కలిసిన మాజీ మంత్రి బాబూమోహన్



హైదరాబాద్: మాజీ మంత్రి బాబూమోహన్ ఆదివారం ఎన్టీఆర్ భవన్‌కు వచ్చి తెదేపా అధినేత చంద్రబాబును కలిశారు. దీంతో ఆయన తెదేపాలో చేరుతారనే ప్రచారం జరుగుతోంది.తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ముందు వరకు భాజపాలో ఉన్న ఆయన ఆ పార్టీకి రాజీనామా చేశారు. ఆ తర్వాత ప్రజాశాంతి పార్టీలో చేరినప్పటికీ అక్కడ కూడా ఇమడలేక పోయారు. గత కొంతకాలంగా రాజకీయాలకు దూరంగా ఉంటున్న బాబూమోహన్ తాజాగా చంద్రబాబును కలవడం చర్చనీయాంశంగా మారింది.ఎన్టీఆర్ భవన్‌లో ఆదివారం సాయంత్రం పార్టీ నేతలతో తెదేపా అధినేత చంద్రబాబు సమావేశమయ్యారు. తెలంగాణలో పార్టీ బలోపేతం, స్థానిక సంస్థల ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించారు. పార్టీ సభ్యత్వ నమోదుపై దృష్టి సారించాలని నాయకులను ఆదేశించారు. పనితీరు బాగున్న వారికే పార్టీలో ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించారు. ఇప్పటి వరకు ఉన్న అన్ని కమిటీలను అధినేత రద్దు చేశారు.

# షేక్ హసీనాపై 53కు చేరిన కేసులు!



ఢాకా: బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాపై కేసులు నమోదవుతూనే ఉన్నాయి. ఆమెతో పాటు మాజీ మంత్రులు, అనుచరులపై తాజాగా మరో నాలుగు హత్య కేసులు నమోదయ్యాయి.2010లో బంగ్లాదేశ్ రైఫిల్స్ ఉన్నతాధికారి మరణానికి సంబంధించి కేసు నమోదైంది. దీంతో ఇప్పటివరకు హసీనాపై నమోదైన కేసుల సంఖ్య 53కు చేరింది.బంగ్లాదేశ్‌లో రైఫిల్స్‌లో 2010లో డిప్యూటీ అసిస్టెంట్ డైరెక్టర్‌గా అబ్దుల్ రహీం ఉన్న సమయంలో అక్కడి ఫీల్‌ఖానాలో మారణహోమం సంభవించింది. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొన్న రహీం.. అదే ఏడాది జులై 29న జైల్లో మరణించాడు. దీనిపై రహీం కుమారుడు అబ్దుల్ అజీజ్ తాజాగా దాఖలు చేసిన పిటిషన్‌పై మాజీ ప్రధాని హసీనాపై అభియోగాలు మోపారు.జులై 18న చెలరేగిన హింసాత్మక ఘటనల్లో మిలటరీ ఇన్‌స్టిట్యూ ట్‌కు చెందిన విద్యార్థి ప్రాణాలు కోల్పోయిన ఘటనలో హసీనాతోపాటు మరో 48 మందిపై హత్యకేసు నమోదైంది. ట్రేడిం గ్ కార్పొరే షన్‌కు చెందిన వ్యక్తితో పాటు ఆటోరిక్షా డ్రైవర్ మరణం కేసుల్లో హసీనా తోపాటు పలువు రిపై హత్యకేసు నమోదైంది మొత్తంగా హసీనా ప్రస్తుతం 53 కేసులు ఎదుర్కొంటున్నారు. వీటిలో 44 హత్య కేసులు, మారణహోమానికి సంబంధించి ఏడు, ఒకటి అపహరణతో పాటు బీఎన్‌పీ పార్టీ ఊరేగింపు సమయంలో చోటుచేసుకున్న ఘర్షణలో మాజీ ప్రధాని హసీనాపై దాడి కేసు నమోదయ్యింది.

# రాహుల్ జీ.. మీ హామీలు ఏమయ్యాయ్?: రవిశంకర్ ప్రసాద్



దిల్లీ: కేంద్రం అమలు చేసేందుకు సిద్ధమైన యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్‌పై అధికార, ప్రతిపక్ష నేతల మధ్య మాటల యుద్ధం మొదలైంది. మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్డీయే ప్రభుత్వం. .నిర్ణయాలపై యూటర్న్ తీసుకుంటోందని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శించారు. యూపీఎస్‌లో 'యూ' అంటే 'యూనిఫైడ్' కాదని.. 'యూటర్న్' అని ఎద్దేవా చేశారు. దీనిపై భాజపా సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి రవిశంకర్ ప్రసాద్ స్పందించారు. యూపీఎస్ తీసుకురావడం కాంగ్రెస్ పార్టీకి కంటగింపుగా మారిందని విమర్శించారు. వివిధ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన పెన్షన్ హామీని ఎప్పుడు నెరవేరు స్తారని ప్రశ్నించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని ఒకే ఒక మాట అడగాలనుకుంటున్నా. హిమాచల్ అసెంబ్లీ ఎన్నికల సమయంలో పాత పింఛన్ విధానాన్ని అమలు చేస్తామని హామీ ఇచ్చారు. అది ఎప్పుడు నెరవేరుస్తారు" అని రవిశంకర్ ప్రశ్నించారు. ఓపీఎస్ విధానాన్ని అమలు చేస్తామన్న కాంగ్రెస్ హామీ కలగానే మిగిలిపోయిందని, అది ఆచరణ సాధ్యం కాదని గ్రహించే.. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ ఈ అంశాన్ని చేర్చలేదని అన్నారు. ఎన్నికల సమయంలో ఓటర్లను మభ్యపెట్టేందుకు.. ఆచరణ సాధ్యం కాని హామీలిచ్చి కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తోందన్న సంగతిని ప్రజలు గ్రహించారన్నారు. అందుకే తాజా ఎన్నికల్లో ఆ పార్టీకి తగిన బుద్ధి చెప్పారని విమర్శించారు

.సుమారు 23 లక్షల మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు లబ్ధి చేకూరేలా కేంద్రం యూపీఎస్‌ను అమలు చేయాలని నిర్ణయించిన సంగతి తెలిసిందే. కేంద్రం తీసుకొస్తున్న యూపీఎస్ వల్ల 25 ఏళ్ల సర్వీసు పూర్తి చేసుకున్న ఉద్యోగులకు వేతనంలో 50 శాతం పెన్షన్ రానుంది. మిగిలిన వారికి సర్వీసును బట్టి పెన్షన్ వర్తిస్తుంది. కనీస పెన్షన్ రావాలంటే 10 ఏళ్ల సర్వీసు పూర్తి చేసి ఉండాలి. 2004 ఏప్రిల్ 1 తర్వాత సర్వీసులో చేరిన ఉద్యోగులకు ప్రస్తుతం ఎన్‌పీఎస్ వర్తిస్తోంది. వీరందరూ యూపీఎస్ పరిధిలోకి రానున్నారు. ఎన్‌పీ ఎస్ చందాదారులంతా యూపీఎస్‌లోకి మారవచ్చు. వచ్చే ఆర్థిక సంవత్సరం ప్రారంభం నుంచి (2025 ఏప్రిల్ 1 నుంచి) యూపీఎస్ అమల్లోకి వస్తుంది.

# ప్రపంచంలోనే అత్యధిక సభ్యత్వం కలిగిన పార్టీగా బిజెపికి గుర్తింపు

- బిజెపి క్యాడర్ బేస్డ్ పార్టీ, దేశం కోసం పనిచేసే పార్టీ
- సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి
- కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు ప్రజా విశ్వాసాన్ని కోల్పోయిన పార్టీలు
- బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ జోన్ ఇంచార్జి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి






కరీంనగర్, ( మన వెలుగు ) ఆగస్టు 25 : ప్రపంచంలోనే అత్యధిక సభ్యత్వం కలిగిన పార్టీగా బిజెపికి గుర్తింపు లభించిందని, గతంలో చైనా కమ్యూనిస్టు పార్టీకి ఆ ఖ్యాతి ఉండేదని 2014 తర్వాత దాన్ని వెనక్కి నెట్టిందని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి , కరీంనగర్ జోన్ ఇన్చార్జి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి వ్యాఖ్యానించారు.

ఆదివారం కరీంనగర్ లోన్ బిజెపి జిల్లా కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశం నిర్వహించారు. అనంతరం రేకుర్తిలోని సాయి మహాలక్ష్మి గార్డెన్ లో జరిగిన సభ్యత్వ నమోదు కార్యాశాల ప్రోగ్రాం సమావేశంలో గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి మాట్లాడారు. ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా బిజెపి అవతరి చడానికి ప్రధాన కారణం క్యాడరేనని, బిజెపి క్యాడర్ బేస్డ్ పార్టీ అని , వ్యక్తుల కోసం కాకుండా దేశం కోసం పనిచేసే పార్టీ అని అన్నారు.2014 లో పార్టీలో సభ్యత్వ నమోదు క్యాంపెయిన్ జరిగిందని, పదేళ్ల తర్వాత మళ్లీ ఇప్పుడు దేశవ్యాప్తంగా జరుగుతుందన్నారు.పార్టీ కొత్త సభ్యత్వ నమోదు లో పార్టీ నేషనల్ చీఫ్ మొదలుకొని పోలింగ్ బూత్ స్థాయి వరకు ప్రస్తుతం కొనసాగుతున్న సభ్యులంతా పాత సభ్యత్వాన్ని రెన్యువల్ చేసుకుంటా రన్నారు. అలాగే సన్నాక సమావేశాలు, వర్క్ షాపులు నిర్వహించి పోలింగ్ బూత్ స్థాయి నుండి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టాలని సూచించారు. సభ్యత్వ నమోదు తో పార్టీ మరింత బలోపేతం అయ్యేందుకు దోహద పడుతుందని , ప్రతి కార్యకర్త సభ్యత్వ నమోదు కోసం తగిన కృషి చేయాలన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీపై, పదేళ్లు రాష్ట్రాన్ని ఏలిన బిఆర్ఎస్ లు ప్రజల విశ్వాసాన్నికోల్పోయాయన్నారు. గత బిఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ నడుస్తుందన్నారు. నాటి టిఆర్ఎస్ బంగారు తెలం గాణ, నేటి కాంగ్రెస్ ప్రజాపాలన అట్టర్ ఫ్లాప్ అయింద న్నారు. నాటి బీఆర్ఎస్ కుటుంబ స్వార్థం పాకులాడింద న్నారు. కాంగ్రెస్ అధికారం కోసం అడ్డగోలు హామీలు ఇచ్చి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందన్నారు

వంద రోజుల్లో ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని ప్రజలను, రైతులను తీవ్రంగా మోసం మోసం చేసిందన్నారు. ప్రజల దృష్టిలో ఈ రెండు పార్టీల పట్ల బోగస్ , మోసం అనే భావన ఏర్పడిందన్నారు. అందుకే ప్రజలంతా బిజెపి వైపు చూస్తున్నార ని ,దేశంలోనే కాదు తెలంగాణలో కూడా బిజెపి అధికా రంలోకి రావాలని బలంగా ఆకాంక్షిస్తూ న్నారని తెలిపారు. జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో, పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి ఓటింగ్ శాతం బలంగా పెరిగిందన్నారు. ఎన్నికలు ఏవైనా బూత్ స్థాయిలో విజయం సాధించాలంటే సభ్యత్వం కీలక మన్నారు. అందుకోసమే జరగబోయే సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన ఈ సంద ర్భంగా బిజెపి శ్రేణులకు పిలుపునిచ్చారు. అనంతరం బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షుడు భాస సత్యనారాయణ రావు ,మాజీ మేయర్ డి శంకర్, మాజీ ఎంపీపీ వాసాల రమేష్ తదితరులు మాట్లాడారు. కరీంనగర్ జిల్లా సభ్యత్వ నమోదు ఇన్చార్జి , బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకటరెడ్డి ఈ సందర్భంగా సభ్యత్వానికి సంబంధించిన పలు విషయాలపై బిజెపి శ్రేణులకు మార్గ నిర్దేశనం చేశారు.

ఈ కార్యక్రమం లో బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, కొరటాల శివరామయ్య ,ఈనుకొండ నాగేశ్వర్ రెడ్డి, గుగ్గిల్లపు రమేశ్ సీనియర్ నాయకులు బాస సత్య నారాయణ,మాజీ మేయర్ డి శంకర్ వాసాల రమేశ్, బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్ళపల్లి శ్రీనివాస్ గౌడ్ ,బత్తుల లక్ష్మి నారాయణ ,మాడ వెంకట్ రెడ్డి, కరీం నగర్ పార్లమెంటు కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు, సభ్యత్వ నమోదు కో కన్వీనర్స్ జాడీ బాల్ రేడ్డి ,గుర్రాల నిర్మలా దేవీ ,నరసింహ రాజు, బిజేపిజిల్లా ఉపాధ్యక్షులు సాయిని మల్లేశం, కళ్లెం వాసుదేవా రెడ్డి ,ఎర్రవెల్లి సంపత్ రావు ,కన్న కృష్ణ ,రంగు భాస్కరాచారి ,కార్పొరేటర్లు బండా సుమ ,చొప్పరి జయశ్రీ ,కొలగాని శ్రీనివాస్ ,పవన్, శ్రీనివాస్,

బిజేపి జిల్లా పదాధికా రులు,అసెంబ్లీ కన్వీనర్ లు, రాష్ట్ర కాన్సిల్ సభ్యులు ,మండల అధ్యక్షులు ,ప్రధాన కార్యదర్శు లు , సభ్యత్వ మండల కోఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు

మన వెలుగు
సోమవారం 26 ఆగస్టు 2024

# హైడ్రా కూల్చివేత మానుకోటలో కూడా జరపాలి

- బఫర్ జోన్ లో అక్రమ నిర్మాణాలు చేపట్టిన బిల్డింగ్,ఫంక్షన్ హాల్, హాస్పటల్,అపార్ట్మెంట్ ఇండ్లను కూల్చవేయాలి
- లంబాడి హక్కుల పోరాట సంఘం రాష్ట్ర కమిటీ డిమాండ్ అధ్యక్షుడు
- ప్రభుత్వ భూములు కాపాడాలి
- అక్రమ నిర్మాణం చేపట్టిన ఆస్తులను ప్రభుత్వం తక్షణమే స్వాధీనం చేసుకోవాలి



మహబూబాబాద్ , ( మన వెలుగు ) ఆగస్టు 25 : హైదరాబాద్ తరహా బఫర్ జోన్లో అక్రమ నిర్మాణాలు చేపట్టిన హాస్పిటల్స్, ఫంక్షన్ హాల్, అపార్ట్మెంట్స్ ఇండ్లు, అక్రమ కట్టడాలను మహబూబాబాద్ జిల్లాలో సైతం కూల్చివేయా లని లంబాడి హక్కుల పోరాట సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు భీమా నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బఫర్ జోన్, ఎఫ్ టిఎల్ భూముల్లో లో అక్రమ నిర్మాణాలు మానుకోట లో అక్రమంగా వెలిశాయి ,అయిన కూడా అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. మానుకోట మున్సిపాలిటీ పరిధిలో అనేక అక్రమ కట్టడాలు జరుగుతున్నాయని,

ప్రభుత్వ భూములను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాధికారులకు ఉందని, అలాంటి కొంత మంది ప్రభుత్వాధికారులే పర్మిషన్స్ ఇచ్చారని, అలాంటి అధికారులను సైతం సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.మానుకోట మున్సిపాలిటీ పరిధిలో బఫర్ జోన్లో నిర్మాణాలు చేసిన వివరాలను సేకరించి త్వరలో జిల్లా కలెక్టర్ గారికి,ముఖ్యమంత్రి గారికి ఎల్ హెచ్ పిఎస్ కు ఫిర్యాదు అందిస్తామని అన్నారు.

# రాష్ట్రంలో ప్రభుత్వ భూములు కబ్జా గురైన భూములను కాపాడాలి

- ప్రభుత్వ భూములను కబ్జా చేసిన వారిపై క్రిమినల్ కేసు పెట్టి జైలుకు పంపాలి

-రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఆర్.పి.ఐ) రాష్ట్ర అధ్యక్షులు కుతాడి శివరాజ్



హైదరాబాద్, ( మన వెలుగు ) ఆగస్టు 25 : రాష్ట్రంలో ప్రభుత్వ భూములు కబ్జాకు గురయ్యాయని, రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ భూములను కాపాడాల్సిన అవసరం ప్రస్తుత ప్రభుత్వం పై ఉందని, రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఆర్.పి.ఐ) రాష్ట్ర అధ్యక్షులు కుతాడి శివరాజ్ అన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ భూములు కాపాడుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ కమిటీ ఏర్పాటు చేసి రాష్ట్రంలో ఎక్కడైతే ప్రభుత్వ భూములు కబ్జాకు చేయబడినాయో ఆ భూములను కాపాడి ప్రభుత్వం స్వాధీనం చేసుకొని నిరుపేదలకు ఇళ్ల స్థలాల కోసం భూమిని పంచి పెట్టాలని డిమాండ్ చేశారు. గత కెసిఆర్ ప్రభుత్వం హయంలో పెద్ద వ్యాపారులు. సినిమా యాక్టర్లు. సీరియల్ యాక్టర్లు. బిఆర్ఎస్ (టిఆర్ఎస్) నాయకులు కోట్లు విలువైన ప్రభుత్వ భూములను కబ్జాలు చేసి జల్సాలు చేసుకున్నారని పెద్ద పెద్ద భవంతులు కట్టి బడ వ్యాపారులకు కిరాయిలు ఇచ్చారని ఆరోపించారు. హైదరాబాదులో హైదరాబాద్ డిజా స్టార్ మెనేజ్ మెంట్ అండ్ ఎసెట్స్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా) అధికారులు చేస్తున్నటువంటి. కూల్చివేతలు పబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఆర్.పి.ఐ) రాష్ట్ర కమిటీ స్వాగతిస్తుందని ఎక్కడైతే ప్రభుత్వ భూములు కబ్జా చేయబడ్డాయో ఆ భూములను కాపాడటానికి సిట్టింగ్ జడ్జితో ఒక విచారణ కమిటీ వేసి అన్ని జిల్లా వ్యాప్తంగా విచారణ చేపట్టి భూము లను కాపాడాలని అదేవిధంగా నిరుపేదలైన ప్రజలకు ఇళ్ళ స్థలాలు కేటాయించి ఇల్లు కట్టించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# స్థానిక సంస్థలు గెలవాలంటే సభ్యత్వాలు పెంచుకోవాలి

- పార్టీ బలపడితేనే రాబోయే రోజుల్లో బీజేపీకి తెలంగాణ అధికారం
- సభ్యత్వ నమోదులో కార్యకర్తలు క్రియాశీల పాత్ర పోషించాలి
- పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన డీకే అరుణ




మహబూబ్ నగర్, ( మన వెలుగు ) ఆగస్టు 25 : క్షేత్రస్థాయిలో కార్యకర్తలే పార్టీకి బలం బలగమని మహబూబ్ నగర్ ఎంపీ అరుణ అన్నారు. పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా అదివారం మహబూబ్ నగర్ జిల్లా ఆఫీస్ లో నిర్వాహించిన కార్యశాల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని సభ్యత్వాలపై దిశానిర్దేశం చేశారు. పార్టీ ఇచ్చిన సూచనల మేరకు కార్యకర్తలు క్షేత్రస్థాయిలో ప్రస్తుత పరిస్థలను వివరిస్తూ బిజెపి సభ్యత్వాలను మరింత పెంచాలన్నారు. ఈ సందర్భంగా డీకే అరుణ మాట్లాడుతూ.. సభ్యత్వ నమోదులో ప్రతి కార్యకర్త అంకిత భావంతో పని చేయాలని, ఒక్కొక్కరు సుమారు 100 మందికీ పార్టీ సభ్యత్వం ఇప్పించాలని, స్థానిక సంస్థల్లో బలపడి నప్పుడే బిజెపు తెలంగాణలో అధికార పగ్గాలు, స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలవాలి అంటే పార్టీ సభ్యత్వాలు పెరగాలని,పార్టీ సభ్యత్వం పెంచడం కోసం యువత ఆలోచంచాలని,ఎన్నికల్లో ఎంత చిత్తశుద్ధితో పనిచేసారో అంతే అంకిత భావంతో పని చేయాలని, మెంబర్ షిప్ ఎక్కువగా చేసిన వారే బూత్ అధ్యక్షులని, మన సైన్యాన్ని పెంచుకుంటేనే యుద్ధం చేయగలుగుతామని,భవిష్యత్తులో బిజెపి అధికారం లోకి రావాలి అంటే మన చేసే సభ్యత్వమే కీలకమని, పార్టీ క్షేత్ర స్థాయిలో బలపడితేనే భవిష్యత్తులో అధికారం ఉంటుందని, వాస్తవాలు ప్రజలకు తెలియజేయాలని, ప్రస్తుత రాజకీయం పరిస్థితులు వివరించి సభ్యత్వాలు పెంచాలి నిర్లక్ష్యం చేస్తే మనమే నష్టపోతామని,పార్టీ పదాధికారులు కీలక పాత్ర పోషించాలని, ఒక యజ్ఞంలా పార్టీ సభ్యత్వాలు చేయించాలని, క్షేత్రస్థాయిలో మహిళలు, యువకులు, అన్ని వర్గాల వారిని కలవాలని, పార్టీ సైన్యం పెరిగితేనే రేపటి స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుస్తామని, తెలంగాణలో బీజేపీ జెండా ఎగరాలంటే.. పార్టీ పటిష్టం కావాలని, పార్టీ సభ్యత్వ నమోదు లో ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని అన్నారు.

**కృషి పట్టుదల ఉంటే ఏదైనా సాధ్యమే ......**

కార్యకర్తలు పట్టుదలతో పనిచేస్తే.. తెలంగాణా పీఠం బిజెపిదేనని, ఇక్కడ 7 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఉన్నారని,ఎంపీగా నేను గెలిచా అన్నారు. పట్టుదలతో కార్యకర్తలతో కలిసి మనమ తా గట్టిగా పనిచేసాము అందుకే ఇవాళ గెలిచామని ,గ్రామాల్లో ప్రజా సమస్యలలో పరిష్కారంలో చొరవ చూపాలని, రాజకీయాల్లో సేవను అలవర్చుకోవాలని, బంగ్లాదేశ్ పరిస్థితులను చూసి మనమం తా ఏకం కావాలని, హిందువులంతా ఇక ఏకం కావాల్సిన అవసరం ఉందని, పార్టీని బలోపేతం చేయడంతో పాటు తగిన గుర్తింపు తెచ్చుకునేందుకు ఇది సువర్ణ అవకాశమని డీకే అరుణ అన్నారు.

# డిక్లరేషన్ పేరుతో బీసీలను మోసం చేసిన కాంగ్రెస్

- నాటి నుంచి నేటి వరకు బీసీలను అణిచి వేస్తుండ్లు
- సమాజం కోసం ఆలోచన చేసిన గొప్ప వ్యక్తి బీపీ మండల్
- మహానీయుల చరిత్ర చెప్పకుండా ఒకే కుటుంబం రాజ్యమేలుతోంది
- మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



మంథని, ( మన వెలుగు ) ఆగస్టు 25 : ఎన్నికల సమయంలో ఓట్ల కోసం బీసీ డిక్లరేషన్ పేరుతో బీసీలను మోసం చేసిన చరిత్ర కాంగ్రెస్పార్టీకే దక్కుతుందని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. బీసీల ఆరాధ్య దైవం, బీసీ రిజర్వేషన్ పితామహుడు బీపీ మండల్ జయంతి సందర్భంగా మంథని పట్టణంలోని బీపీ మండల్ విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులుఅర్పిం చారు.అనంతరం కామారెడ్డి బీసీల డిక్లరేషన్ అమలు చేయాలని బీసీ హక్కుల దీక్షను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే మోసం దగా అని, ఆనాటి నుంచి నేటి వరకు అదే విధంగా పాలన అందిస్తోందన్నారు. బీసీ రిజర్వేష న్ల విషయంలో ఆనాడు నెహ్రూ పూటకో మాట మాట్లాడి, రోజుకో విషయం చెప్పి బీసీ రిజర్వేషన్కు అడ్డుపడ్డాడని ఆయన గుర్తు చేశారు. రెండువేల ఎకరాల భూస్వామిగా ఉన్న బిందేశ్వరి ప్రసాద్ సమాజం ఆకలి కన్నీళ్లు అర్థం చేసు కుని ఈ సమాజం కోసం ఆలోచన చేసిన గొప్ప మహనీయు డని అన్నారు. దేశమంతా తిరిగి బీసీల కష్టాలు, న్యాయమైన కోరికలు తెలుసుకుని రిజర్వేషన్లతోనే న్యాయం జరుగుతుం దని కేంద్రానికి, రాష్ట్రపతికి బీసీలకు 27 శాతం రిజర్వేషన్లు ఉండాలని, రిజర్వేషన్లు నిండకపోతే మూడేళ్లు ఆ రిజర్వేష న్లు ఉండాలని, ప్రైవేట్ సెక్టార్తో పాటు ప్రమోషన్లలో కూడా ఉండాలని ప్రతిపాదనలు పంపారని ఆయన తెలిపా రు. 1990లో ఆయన రిపోర్ట్ ఇస్తే వీపి సింగ్ అమలు చేస్తాన ని ప్రకటిస్తే అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం అల్లకల్లోలం సృష్టించిం దన్నారు. ఆనాటి లాగే ఈనాడు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం పూటకో మాట రోజుకో విషయం చెప్తూ బీసీల రిజర్వేషన్ లను అడ్డుకునే ప్రయత్నాలు చేస్తుందన్నారు. ఆనాడు వీపి సింగ్ ప్రకటన చేసిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం కోర్టుకు పోయిందని, కులాల ఆధారంగా రిజర్వేషన్లు ఉండవద్దని వాదిస్తే దేశమే కుల వ్యవస్థపై నడుస్తోందని కోర్టు పేర్కొన దంతో 1992లో బీపీ మండల్రిపోర్ట్ ఆధారంగా 22శాతం రిజర్వేషన్లు అమలు చేసిందన్నారు. అయితే ఎన్నికల సమయంలో ఆధికారం కోసం రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ ఉపన్యాసాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని ప్రకటన చేసి ఇప్పటి వరకు ఆ దిశగా ఎలాంటి ప్రయత్నం చేయడం లేదన్నారు. అయితే బీసీల కోసం పోరాటం చేసిన బీపీ మండల్తో పాటు అట్టడుగు వర్గాల కోసం త్యాగాలు చేసిన మహనీయుల చరిత్రను తెలియకుండా చేసి ఒకే కుటుంబం ఇక్కడ రాజ్యమేలుతోం దని ఆయన విమర్శించారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ఎక్కడ అమలు చేయాల్సి వస్తుందోనని కోర్టుల పూచి చూపి తప్పిం చుకునే ప్రయత్నాలు చేస్తున్నారని ఆన్నారు. బీపీ మండల్ యాదవ కులంలో జన్మంచినా బీసీల కోసం పోరాటం చేశారని ఆయన గుర్తు చేశారు. ఇంత పెద్ద బీసీ సమాజాన్ని కాంగ్రెస్ పార్టీ మోసం చేసేందుకు అనేక కుట్రలు చేస్తోందన్నారు. ఇప్పటి వరకు బీసీలకు రాజకీయ అవకాశాలు రాకపోవడా నికి కారణంగా కాంగ్రెస్ పార్టీ మోసపూరిత మాటలేనని ఆయన అన్నారు. ఎన్నికల సమయంలో ఒక మాట ఎన్నికల తర్వాత మరోమాట మాట్లాడి మభ్యపెడుతున్నారని ఆయన అన్నారు. కాంగ్రెస్పార్టీకి మోసం చేయడం అనాదిగా వస్తున్న నీతి అని, కాంగ్రెస్ పార్టీ నైజాన్ని ప్రతి ఒక్కరు అర్థం చేసుకోవా ల్సిన అవసరం ఉందన్నారు. బీసీ డిక్లరేషన్ అమలు చేసే వరకు వదిలిపెట్టే ప్రసక్తే లేదని, బీసీలంతా చైతన్యం వంతులై మహనీయుల స్ఫూర్తితో ముందుకు అడుగు వేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# యువత సామాజిక సేవలల్లో ముందుండాలి

## కోరుట్ల సోషల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో సామాజిక సేవకులకు అవార్డులు ప్రధానోత్సవం

జగిత్యాల ప్రతినిధి, ( మన వెలుగు ) ఆగస్టు 25 : కుల,మతాలతీతంగా యువత సామాజిక సేవలో ముందుం డాలని అన్నం లావణ్య అనిల్ ఆన్నారు. ఆదివారం పట్టణం లోని హాజీపూరా స్టార్ ఫంక్షన్ హాల్ లో కోరుట్ల సోషల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బెస్ట్ సోషల్ వర్క్ అవా ర్డు 2024 ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా కోరుట్ల పట్టణ మున్సిపల్ చైర్ పర్సన్ అన్నం లావణ్య అనిల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కరోనా విపత్కర పరిస్థితుల్లో కరోనాతో మృతి చెందిన శవాలకు అంత్రక్రియలు నిర్వహణ, రక్తదానం, అన్నదానం, పేదింటి ఆడపడుచుల పెండ్లిలకు చేయూత నందించడంతో పాటు పలు సామాజిక కార్యక్రమాలు చేసిన స్వచ్ఛంద సంస్థలకు, నిర్వాహకులకు, సభ్యులకు అవార్డు ప్రధానం చేశారు. అలాగే సామాజిక సేవలు చేసిన వారికి అవార్డులు అందించి సన్మానించారు. సామాజిక సేవ కార్యక్రమాల్లో కోరుట్ల యువత ముందుండటం అభినందనీయమని, రక్తదానం వల్ల ఎందరో అభాగ్యుల ప్రాణాలను కాపాడిన సంతృప్తి ఉంటుం దని, రక్తదాన శిబిరం ద్వారా సేకరించిన రక్తాన్ని శస్త్రచికిత్సలు, ఆపదలో ఉన్నవారికి ఉచితంగా అందజేసి ప్రాణాలపాయ స్థితిలో నుంచి కాపాడేందుకు ఎంతో దోహదపడే రక్తదానాన్ని కోసం అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛం దంగా ముందుకు రావాలన్నారు.. తోటి వారి పట్ల ప్రేమాను రాగాలు కలిగి ఉంటే హింసకుతావుండదని, అన్ని మతాలు అదే చెప్తున్నాయని, సమాజంలో హిందూ, ముస్లిం,



క్రైస్తవ మతాలకు చెందిన ప్రజలు ఒకరి పట్ల ఒకరు సోదర భావంతో మెలగాలని అన్నారు.

యువత సామాజిక సేవలో ముందుండి పేదలకు ఆదుకునే దిశలో కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజలు, వివిధ యూత్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

మన వెలుగు
ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక
సోమవారం 26 ఆగస్టు 2024

# మెట్ పల్లి కొత్త బస్టాండ్ లో పోలీసుల తనిఖీలు





జగిత్యాల ప్రతినిధి, ( మన వెలుగు ) ఆగస్టు 25 : జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మహారాష్ట్ర నుండి ఆర్టీసీ బస్సులలో మరియు కార్గోలో గంజాయి తరలిస్తున్నారనే సమాచారం మేరకు మెట్ పల్లి డిఎస్పీ ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో మెట్ పల్లి సిఐ నిరంజన్ రెడ్డి, ఎస్ఐ లు చిరంజీవి, అనిల్,రాజు,కిరణ్ కుమార్ లు తమ సిబ్బందితో కలిసి మెట్ పల్లి కొత్త బస్టాండ్ లో మరియు రద్దీ ఉన్న ప్రాంతాలలో డాగ్ స్క్వాడ్ తో ఆదివారం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ..ప్రజలకు రక్షణ కల్పించడం, యువత చెడు అలవాట్లకు గురికాకుండా, విద్యార్థులు సరైన మార్గంలో నడవాలని, గంజాయిని పూర్తిగా నిర్మూలించాడనికి ఈ కార్యక్రమాన్ని చేపట్టామని, యువత అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని,గ్రామాల్లో ఎవరైనా గంజాయి విక్రయిస్తున్నట్లైతే పోలీసులకు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని, మండలాల్లో లేదా గ్రామాలలో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలు పాల్పడితే కొత్త చట్టాల ప్రకారం కఠినమైన శిక్షలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ ఉమామహేశ్వరరావు, సిఐ నిరంజన్ రెడ్డి, మెట్ పల్లి ఎస్ఐలు చిరంజీవి,రాజు, ఇబ్రహీంపట్నం ఎస్ఐ అనిల్, మాల్లాపూర్ ఎస్ఐ కిరణ్ కుమార్, డాగ్ స్క్వాడ్, బిడి టీమ్ సిబ్బంది ఉన్నారు.

## తల్లి మందలించిందని కొడుకు ఆత్మహత్య



జగిత్యాల ప్రతినిధి, ( మన వెలుగు ) ఆగస్టు 25 : తల్లి మందలిoచిందని కొడుకు ఆత్మహత్య చేసుకున్న ఘటన ఇబ్రహీంపట్నం మండలంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే...జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం లోని కేశవపూర్ గ్రామానికి చెందిన లక్కం గంగ లక్ష్మి, చిన్న కొడుకు లక్కం రాకేష్ (16) ఇబ్రహీంపట్నం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతు న్నాడు. రాకేష్ కాలేజీకి సరిగా వెళ్ళడలేదని, తన స్నేహితులతో కలసి చెడు తిరుగులు తిరుగుతున్నాడని తల్లి గంగ లక్ష్మి మందలించింది. దీనితో రాకేష్ శనివారం పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకోగా అది గమనించిన తల్లి చికిత్స నిమిత్తం రాకేష్ ను మెట్ పల్లి పట్టణంలోని ఓ ప్రవేట్ ఆస్పత్రికి తరలించారు.కాగా రాకేష్ పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం ఆదివారం నిజామాబాద్ కు తరలిస్తుండగా మార్గమధ్యలో రాకేష్ మృతి చెందాడు. రాకేష్ తల్లి లక్కం గంగ లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అనిల్ తెలిపారు.

## ఆరెంజ్ బస్సు బోల్తాపడి.. పలువురికి గాయాలు




నల్గొండ, ( మన వెలుగు ) ఆగస్టు 25 : నల్గొండ జిల్లా వేము లపల్లి మండల కేంద్రం వద్ద అద్దంకి నార్కట్పల్లి రహదారిపై ప్రైవేటు బస్సు బోల్తాప ́డింది. ఈ ఘటనలో ప్రయాణికులు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. వివరాల్లోకి వెళితే.. జగిత్యాల నుంచి ఆరెంజ్ ట్రావెల్స్ కు చెందిన బస్సు ప్రయాణికులతో దర్శికి బయలుదేరింది. ఆదివారం తెల్ల వారుజామున వేములపల్లి వద్దకు రాగానే బస్సు అదుపు తప్పి బోల్తాపడింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని బస్సు అద్దాలను పగలగొట్టి ప్రయాణికులను బయటకు తీశారు. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో 30 మంది ప్రయాణికులు ఉన్న ట్లు, వారికి స్వల్ప గాయాలు అయినట్లు స్థానికులు తెలిపారు. బస్సు రోడ్డుకు అడ్డంగా పడటంతో ట్రాఫిక్ కొంతసేపు స్తంభించింది. పోలీసులు జేసీబీ, క్రేన్ సహాయంతో బస్సును రోడ్డుపై నుంచి తొలగించారు.

# తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న ఆది శ్రీనివాస్




రాజన్న సిరిసిల్ల, ( మన వెలుగు ) ఆగస్టు 25 : రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం ఆత్మీయ సమావేశంలో ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ..తెలంగాణ రాష్ట్రంలోనే గట్టిపట్టున్న సంఘంగా గుర్తింపు పొందిన ఐజేయు సమావేశానికి రావడం అదృష్టంగా భావిస్తున్నానని, జర్నలిస్టు రంగం అనేది ఫోర్త్ ఎస్టేట్ గా పిలువబడుతూ సమాజ శ్రేయస్సు కొరకు కృషి చేస్తున్న మాట వాస్తవమని, ఒక్కో విలేఖరి వెయ్యి మందితో సమా నమని, నా గెలుపులో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమైంది. వారి సహకారం ఎన్నటికీ మరువలేనని,సామాజిక అంశాలపై అవగాహన కలిగి ఉండి ప్రతిక్షణం ప్రజాహితం కొరకు పని చేస్తున్న జర్నలిస్టుల సేవలు మరువలేనివని, నాయకుడు బాగుంటే సంస్థ బాగుంటుందని, అది ఎల్లప్పుడూ మంచి మార్గంలో ముందుకు పోతుందనే నమ్మకంతో ఈ సంఘంలో చేరడం శుభ పరిణామమని, నిజాలను నిర్భయంగా రాస్తూ పొరపాట్లు జరగకుండా చూసుకునే శక్తి జర్నలిజానికి, అందులో పని చేసే జర్నలిస్టులకు ఉందని, ప్రజల చేత ఎన్నుకోబడినా తమ వంటి రాజకీయ నాయకులు పారిపా లనలో ముందుకు వెళు న్నా తరుణంలో పొరపాటున తప్పులు జరుగుతుంటే జర్నలిస్టుల సూచనల వింటూ ముందుకు వెళ్తున్నామని, ప్రజా సమస్యలే పరిష్కారమే లక్ష్యంగా ప్రతినిత్యం 18 గంటలపాటు కష్టపడుతూ ముందుకు వెళ్తున్నామని, అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నామని, ఓ పైపు సంక్షేమం, మరోవైపు అభివృద్ధి అనుకుంటూ ముందుకు పోతున్నామని, తమ ప్రభుత్వం ఏర్పాటై 8 నెలలు గడుస్తునప్పటికీ గత పాలకుల నిర్లక్ష్యంతో 10 ఏండ్లల్లో జరిగిన నష్టం విధ్వంసం గురించి తెలుసుకు నేందుకే తమకు చాలా సమయం పట్టిందని, గత 30 ఏళ్లుగా హైదరాబాద్ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను తీర్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందని, రాష్ట్ర పునర్నిర్మా నంలో భాగంగా అందరి సలహాలు, సూచనలు పాటిస్తూ ముందుకు పోతున్నామని, గత ప్రభుత్వాలు జర్నలిస్టుల సంక్షేమంపై నిర్లక్ష్యం చేస్తే, తాము జర్నలిస్టులకు న్యాయం చేసే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, రాష్ట్రస్థాయి నుండి మొదలుకొని మండల స్థాయి వరకు విలేకరులకు సీఎం రేవంత్ రెడ్డి న్యాయం చేస్తాడని నమ్మకం నాకు ఉందని,నేను కూడా వ్యక్తిగతంగా జర్నలిస్టు సమస్యలపై సీఎం రేవంత్ రెడ్డికి వివరిస్తానని, అవసరమైతే లేఖ రూపంలో సమస్యలను రాసి సీఎంకు ఇచ్చి నా తరపున జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తానని,రాజన్న సిరిసిల్ల జిల్లాలోని అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్లస్థలాలు వచ్చే విధంగా అందులోనూ రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల కంటే వేగంగా ఇండ్లు వచ్చేందుకు కృషి చేస్తానని, ఇండ్ల స్థలాలకు సంబం ధించి ఆయా మండలాల్లో స్థానిక తాసిల్దార్లకు దరఖాస్తులు ఇవ్వండని,ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇల్లు సైతం ఇచ్చేందు కు నా వంతు కృషి చేస్తానని, ఇండ్ల స్థలాలతో పాటు జర్నలి స్టులందరూ ఏకతాటిపై వస్తే జర్నలిస్టుల ప్రెస్ క్లబ్ లకు నిధులు మంజరూ చేసేందుకు కృషి చేస్తానని, స్వయం ఉపాధిలో భాగంగా జర్నలిస్టులకు మొదటి ప్రాధాన్యతనిస్తూ మహిళా సంఘాల సభ్యులైనటువంటి జర్నలిస్టు కుటుంబ సభ్యులకు త్వరిత గతిన రుణాలు ఇచ్చేందుకు తాను సిద్ధంగా ఉన్నానని, ప్రభుత్వం అందించే హెల్త్ కార్డులతో పాటు జర్నలిస్టులకు ఆత్మగౌరవంగా హెల్త్ కార్డు ఇచ్చేందుకు శ్రీకారం చుడుతానని, మీ సేవకుడిగా మీ బాధ్యత తీసుకుంటున్నానని, మీ సూచనలు పాటిస్తూ ముందుకు వెళ్తానని, మీ కష్టసుఖాల్లో పాలుపంచుకుంటానని ఆయన అన్నారు.

# హైడ్రా లాగా కరీంనగర్ లో కాడ్రా ఏర్పాటుకు ముఖ్యమంత్రి, మంత్రుల సహకారంతో కృషి చేస్తా

- అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తాం
- దుర్మార్గపు ఆలోచన రాకుండా చేస్తాం
- బీఆర్ఎస్ హయంలో యదేచ్ఛగా భూముల కబ్జా
- పేదలను జలగల్లాగా పట్టిపీడించిన బీఆర్ఎస్ నాయకులు
- ప్రభుత్వ, పేదల భూముల పరిరక్షణకు ముఖ్యమంత్రితో చర్చిస్తాం
- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్, నియోజకవర్గ ఇంచార్జి వెలిచాల రాజేందర్ రావు



కరీంనగర్, ( మన వెలుగు ) ఆగస్టు 25 : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రుల సహకారంతో కరీంనగర్ లో ప్రభుత్వ ప్రైవేటు భూముల పరిరక్షణకు కృషి చేస్తామని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. కరీంనగర్ తో పాటు చుట్టుపక్కల గ్రామాల్లో గత బీఆర్ఎస్ పాలనలో కోట్లాది రూపాయల ప్రభుత్వ, పేదల భూములు యదేచ్ఛగా కబ్జాకు గురయ్యాయని ఆరోపించారు. హైదరాబాద్ లో ప్రభుత్వ భూముల పరిరక్షణకు ఏర్పాటు చేసిన హైడ్రాలాగా కరీంనగర్లో ఒక ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులను కోరుతామని తెలిపారు. ఆదివారం వెలిచాల రాజేందర్ రావు మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. కరీంనగర్, చుట్టుపక్కల గ్రామాల్లో బీఆర్ఎస్ హాయంలో గత పదేళ్ల కాలంలో కోట్లాది రూపాయల ప్రభుత్వ భూములు, చెరువులు, కుంటలు కబ్జా అయ్యాయని తెలిపారు. భూ కబ్జాదారులు, అక్రమ కట్టడాల నిర్మాణ దారులు, ఇందుకు సహకరించిన ప్రజాప్రతినిధులు, అధికారుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిచ్చేలా చేస్తామని పేర్కొ న్నారు. ఇలాంటి దుర్మార్గపు ఆలోచన చేసే వారి ఆట కట్టిస్తామని హెచ్చరించారు. ప్రభుత్వ ఆదేశాలతో కరీంనగర్ సిపి అభిషేక్ మహంతి పేదల భూములను కబ్జా చేసిన కొంతమంది కార్పొరేటర్లు, నాయకులను అరెస్టు చేసి జైలుకు పంపించారని తెలిపారు. ముఖ్యమంత్రి ఆదేశాలతో సిపి అభిషేక్ మహంతి నిజాయితీగా పని చేస్తూ ప్రజల మన్ననలు పొందుతు న్నారని పేర్కొన్నారు. పేదలకు న్యాయం జరిగే విధంగా వ్యవహరిస్తున్నారని చెప్పారు.ఎల్ఎండి రిజర్వా యర్ ఫుల్ ట్యాంక్ లెవెల్ పరిధిలో అక్రమ నిర్మాణాలు పెద్ద ఎత్తున జరిగాయని, రిజర్వాయర్లు అక్రమణాలు పెరిగాయ ని, గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఏమాత్రం పట్టించుకోలేదని ఆరోపించారు. ప్రభుత్వ భూములను పరిరక్షించాల్సిన గత పాలకులు, నాయకులే దగ్గరుండి ప్రభుత్వ భూముల కబ్జా లో ప్రధాన పోషించడం దారుణమని మండిపడ్డారు. పేదల భూములను సైతం కబ్జా చేసి జలగ ల్లాగా పట్టిపీడించారని ఆరోపించారు. ప్రభుత్వం ఈ విష యంలో చాలా సీరియస్ గా ఉందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ భూముల పరిరక్షణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుం టున్నారని తెలిపారు. హైడ్రాలాగా కరీంనగర్లో ఒక ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులను కలిసి విన్నవిస్తామని పేర్కొన్నారు. తద్వారా ప్రభుత్వ భూముల పరిరక్షణకు తమ వంతు కృషి చేస్తామని పేర్కొన్నారు. హైడ్రాలాగా కరీంనగర్లో కాడ్రా వ్యవస్థను వివిధ శాఖల అధికారులతో పాటు పోలీసు అధికారులతో కలిసి ఒక అథారిటీని ఏర్పాటు చేసేలా చూస్తామని చెప్పారు. ప్రభుత్వ భూములు కబ్జా చేయాలంటే అక్రమార్కుల వెన్నులో వణుకు పుట్టేలా చేస్తామని స్పష్టం చేశారు. కరీంనగర్ లో పేదల భూములను లాక్కున్న వారిపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతుందని, పేదలకు న్యాయం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. చెరువులు, కుంటలు, కాలువల కబ్జాపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందని చెప్పారు. అక్రమ నిర్మాణాలు భూముల కబ్జాపై ఉక్కు పాదం మోపుతూ ఇకముందు కబ్జాలు కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోనుందని తెలిపారు. పేదలు ఎలాం టి ఆందోళన చెందవద్దని కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం అండగా ఉంటుందని వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు.

# అక్రమ నిర్మాణాలు కూల్చండి..

## సామాన్యులను ఇబ్బంది పెడితే చూస్తూ ఊరుకోం: ఈటల

హైదరాబాద్: నగరంలో అక్రమంగా కట్టుకున్న పెద్దల కట్టడాు కూల్చడం సంతోషమే కానీ, సామాన్యులను ఇబ్బంది పెడితే మాత్రం చూస్తూ ఊరుకోం అని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు."1956లో రాష్ట్రం ఏర్పడితే 40 ఏళ్లు కాంగ్రెస్ పార్టీయే అధికారంలో ఉంది. చెరువుల చుట్టూ ఉన్న పట్టా భూముల్లో పెదలు కట్టుకున్న ఇళ్లు కూలుస్తామని సాహెబ్ నగర్, సరూర్ నగర్, ఫాక్స్ నగర్‌లో ప్రజలకు కంటి మీద కునుకులేకుండా చేస్తున్నారు. సామాన్య ప్రజలను భయభ్రాంతులకు గురి చేయడం కరెక్టేనా అని సీఎం రేవంత్‌రెడ్డిని అడుగుతున్నా.కేసీఆర్ అధికారంలోకి వచ్చినప్పుడు కూడా అయ్యప్ప సొసైటీలో భవనాలను కూల్చే ప్రయత్నం చేసి మళ్లీ తోక ముడిచారు. ఆ తరువాత ఏం జరిగిందో చూశాం. ప్రజా సమస్యలను పరిష్కరించే నమ్మకం లేక, వాటిపై చర్చించే వెసులుబాటు లేక ప్రజల్ని డైవర్ట్ చేయడానికి హైడ్రాను ముందు పెట్టారు. తప్పకుండా ప్రజలు దీనిపై ఆలోచన చేస్తున్నారు. దమ్ముంటే



ప్రభుత్వమే పూడ్చిన చెరువుల మీద చర్యలు తీసుకోండి. బతుకమ్మ కుంటను పూడ్చింది ప్రభుత్వం కాదా? ప్రభుత్వం పూడ్చి వేసిన చెరువులు ఎన్ని?లెక్క తేల్చాలి. సామాన్యుడిని నష్టపోనివ్వం" అని ఈటల తెలిపారు.